విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 08 మార్చి 2025 | 8 పేజీలు

ఎన్నికల హామీలు విస్మరించవద్దు

– ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆటో రంగ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించవద్దని ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జంగాల అజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ది గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జీజీహెచ్ స్టాండ్ శాఖ మహాసభ నగర అధ్యక్షులు కూరాకుల రాంప్రసాద్ అధ్యక్షతన గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో శుక్రవారం జరిగింది.

మిగతా 2 లో ...

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : శనివారం సా॥ : 6:21
సహేరి : ఆదివారం ఉ॥ : 5:02

ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

- రాజ్యాంగానికి ప్రమాద గంటికలు మ్రోగుతున్నాయి...
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

విశాలాంధ్ర -విజయవాడ (చిట్టినగర్): దేశవ్యవస్థలలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందని కాపాడాల్సిన కర్తవ్యం మనపై ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం దాసరి భవన్ లో కౌన్సిల్ సభ్యులు దుగ్గిరాల పాలకోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో146 కోట్లు అత్యధిక జనాభా గల దేశంగా భారతదేశ మొదటి స్థానంలో ఉందని తెలిపారు. అనేక మతాలు, కులాలతో ఉన్న ఐక్యమత్యానికి, మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగానికి ప్రమాద గంటికలు మ్రోగుతున్నాయని వెల్లడించారు. బిజేపికి ఎన్నికలలో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగం ఉండేదికాదని, 240 సీట్లు రావటం మన అదృష్టం అన్నారు. మైనార్టీ సోదరులపై ఉక్కు పాదం మోపి, సిబిఐ, ఈడి కేసులతో భయాందోళనకు గురి చేస్తున్నారని, ప్రమాదం తీవ్రమైందన్నారు. కాంగ్రెస్ ఎన్నికలలో కలిసే పరిస్థితి లేకపోవడం, కలసి రాకపోవటం, బిజెపికి హర్యానా, మధ్యప్రదేశ్ ఢిల్లీలో విజయం సాధించటంతో, మనం అప్రమత్తమవ్వాలని స్పష్టం చేశారు. బిజెపి అధికారంలోకొచ్చి 196 లక్షల కోట్లు అప్పులు చేసిందని, ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో విశాఖలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో దేశావ్యాప్తంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 వరకు రాజకీయ ప్రచారాన్ని నిర్వహించాలని, సెప్టెంబర్ 28న చండీగఢ్‌లో జాతీయ మహాసభలు జరుపుకోవాలని, శత వార్షికోత్సవాల ముగింపు సభ ఖమ్మంలో జరపాలని, డిసెంబర్ 24, 25 తేదీలలో విజయవాడలో అంతర్జాతీయ సెమినార్ నిర్వహించేందుకు, నిర్ణయించామని ఘనంగా జరపటానికి విజయవాడ పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని, ఈ లోపుగా జిల్లా ప్రజా సంఘాల, పార్టీ మహాసభలు నిర్ణయించుకున్న

మిగతా 4 లో ...

ఇళ్ల స్థలాలపై పోరుబాటు

- కేబినెట్ తీర్మానం నెలలు గడుస్తున్న అమలుకు నోచుకోని వైనం...
- గ్రామాల్లో3, పట్టణాల్లో 2 సెంట్లు పేదలకు ఇవ్వాలి...
- ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 15న ధర్నా
- సీపీఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్

విశాలాంధ్ర- జగ్గయ్యపేట: రాష్ట్రంలోని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రి వర్గ సమావేశంలో చేసిన తీర్మానాన్ని వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గసమితి సమావేశం సీపీఐ పార్టీ కార్యాలయం "పిల్లలమర్రి భవన్' లో జరిగింది. నియోజకవర్గ సహాయ కార్యదర్శి కె.బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగాదోనేపూడి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతానికి పలు తీర్మానాలు చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని గత కేబినేట్‌లో తీర్మానాలు చేసి నెలలు గడుస్తు న్నప్పటికీ ఇప్పటి వరకు అమలకు నోచుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు తో పాటు ఇళ్ళు నిర్మించుకునేందుకు

మిగతా 2 లో ...

రీసర్వేను సజావుగా నిర్వహించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-చల్లపల్లి : ఎటువంటి తప్పిదాలు, లోపాలకు తావు లేకుండా రీ సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మోపిదేవి మండలంలోని కోసూరువారి పాలెం శివారు ఉత్తర చిరువోలు లంక గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీవో స్వాతితో కలిసి కలెక్టర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న రీ సర్వే ను స్వయంగా పరిశీలించారు. తొలుత గ్రామ సచివాలయంలో స్థానిక అధికారులతో రీ సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే ప్రక్రియలోని భూమి నిజనిర్ధారణ (గ్రౌండ్ ట్రూతింగ్) పనులు ఏ మేరకు జరుగుతున్నాయో తనిఖీ చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి భూముల రీ సర్వే విషయమై వారికి గల అనుమా నాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితమైన రికార్డులు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కొంతమంది అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్‌కు తమ విన్నపాలను

మిగతా 2 లో ...

బుడమేరు డైవర్షన్ ఛానల్‌ను కలెక్టర్ పరిశీలన

-ఇరిగేషన్ పనులను వేగవంతం చేయాలని ఆదేశం

విశాలాంధ్ర-విజయవాడ: గత సంవత్సరం విజయవాడ ముంపుకు కారణమైన బుడమేర డైవర్షన్ ఛానెల్‌ను జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ పరిశీలించారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం శాంతినగర్ వద్ద గండి పడిన ప్రాంతాన్ని స్థానిక రైతులు, ఇరిగేషన్ శాఖ అధికారు లతో కలిసి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సందర్శించారు. అనం తరం వెలగలేరు వద్ద దెబ్బతిన్న బుడమేరు రెగ్యులేటర్‌ను, బుడమేరు డైవర్షన్ ఛానెల్ నందు ఉన్న సైఫన్లను తనిఖీ చేసి, వాటి వద్ద ఉన్న సమస్యలను తెలుసుకుని అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మైలవరం నియోజకవర్గంలో 2024 వరదల వల్ల జరిగిన ఇరిగేషన్ నష్టాలు , బుడమేరు, పులివాగు, కోతుల వాగులకు పడిన గండ్లు మరియు మైనర్ ఇరిగేషన్ చెరువులపై చర్చించారు. వివిధ పనులు నిమిత్తం అంచనా వ్యయాలను ప్రభుత్వానికి పరిపాలన అనుమతి కోసం పంపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

మిగతా 2 లో ...

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ అవకాశమివ్వండి

– ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, నగర అధ్యక్షురాలు ఓర్సు భారతి

విశాలాంధ్ర - విజయవాడ(చిట్టినగర్): రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ఓర్సు భారతి పంచదార్ల దుర్గాంబ విజ్ఞప్తి చేశారు. జిల్లా వరకే ఉచిత బస్సు అనే ప్రచారం మహిళలకు ఆందోళన కలిగిస్తుందని వెల్లడించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణలో మాదిరిగా ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర వ్యాప్తంగా కల్పించాలని కోరారు. సూపర్ సిక్స్ వాగ్దానలలో భాగం గా ఇంటింటికీ ప్రచారం చేశారు. రాష్ట్రంలో మహిళలు ఈ ఉచిత పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. జిల్లా వరికే ఉచిత బస్సు ప్రయాణం మంత్రి ప్రకటన మహిళలకు నిరాశ కలిగించిందని అవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు అమలు చేస్తారో ప్రకటించాలని కోరారు. ఊరించడం, లీకులివ్వడం సబబు కాదన్నారు. ఇప్పుడు మంత్రి ప్రకటనలో కూడా స్పష్టత లేదని, ఇది జిల్లాల వరకే పరిమితం చేస్తామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గురువారం శాసన మండలి లో ప్రకటించినట్లు పత్రికల్లో వచ్చిందని తెలిపారు. మహిళలకు అవసరం లేకుండా దూర ప్రాంతాలకు ప్రయాణాలు పెట్టుకునే వీలు ఉండదని, జిల్లాలకు పరిమితం చేస్తే, ఒక్కోసారి వేరే జిల్లాలో ప్రయాణించే పరిస్థితులు ఏర్పడతాయని, దీనిని గమనించాలని అన్నారు. మహిళల ఆగ్రహానికి గురికావద్దని, వాగ్దానం మేరకు రాష్ట్ర వ్యాపితంగా ఉచిత బస్సు ప్రయాణం అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని భారతి, దుర్గాంబ విజ్ఞప్తి చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్ల స్థలాలపై పోరుబాటు

5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. నిరుపేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలుపై నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రస్థాయిలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. దీనిలో భాగంగా ఈనెల 15వ తేదీన జగ్గయ్యపేట పట్టణం లోని తహసిల్దార్ కార్యాలయం వద్ద అర్జీదారులతో ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో నియోజకవర్గంలోని అర్జీదారులతో పాటు దేవదాయ భూముల బాధితులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, పట్టణ సహాయ కార్యదర్శులు మాశెట్టి రమేష్ బాబు, మహమ్మద్ అసదుల్లా,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కరిసే మధు,సీనియర్ సభ్యులు భోగ్యం నాగులు, వత్సవాయి మండల కార్యదర్శి షేక్ జానీ సభ్యులు మేతికల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

- జిల్లాలో పార్టీ బలోపేతానికి తీర్మానం....

జగ్గయ్యపేట నియోజకవర్గం ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉన్నప్పటి నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా సీపీఐ తరఫున పోటీ చేసి గెలుపొందిన పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కాంస్య విగ్రహాన్ని డిపో సెంటర్ లోని పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు తీర్మానం చేశారు. అదేవిధంగా దీర్ఘకాలంగా సీపీఐ పట్టణ కార్యదర్శిగా పనిచేసిన మహమ్మద్ మన్సూర్ జ్ఞాపకార్థం స్థూపాన్ని నిర్మించేందుకు తీర్మానం చేశారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ శాఖలను ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్క సభ్యుడు కృషి చేయాలని తీర్మానం చేశారు. సభ్యత్వాలను పెంచాలని, కార్మిక సంఘాలను కూడా బలోపేతం చేసేందుకు కృషి చేయాలని తీర్మానం చేశారు.

రీసర్వేను సజావుగా నిర్వహించాలి : కలెక్టర్

విన్నవించుకున్నారు. కోసూరువారిపాలెం గ్రామ పంచాయతీని ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని కోసూరు నాగమల్లేశ్వరరావు కలెక్టర్ ను కోరారు. గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ భవనానికి మరమ్మత్తులు చేయాలని పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ కోసూరు రామానుజనేయులు కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా మోపిదేవిలో రైతు బజార్ ను రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అదే గ్రామానికి చెందిన నాగరాజు అనే రైతు రీ సర్వేలో స్థానిక అధికారుల వలన తనకు అన్యాయం జరిగిందంటూ కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. దీనితో కలెక్టర్ స్వయంగా ఉత్తర చిరువోలు లంక గ్రామ రెవెన్యూ పరిధిలోని నాగరాజు పొలం వద్దకు వెళ్లి రీ సర్వే చేయించారు. భూ రికార్డుల సర్వే ఏడి ఎం జోషిలా, తహసిల్దార్ మేడపాటి శ్రీవిద్య, డిటి తిమ్మన వాణి, ఆర్.ఐ మోపిదేవి శ్రీనివాసరావు, సర్వేయర్లు రామకృష్ణ, హంపి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

బుడమేరు డైవర్షన్ ఛానల్‌ను కలెక్టర్ పరిశీలన

ఈ పనులు కోసం దాదాపు రూ 100కోట్లు అంచనాలతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. అనుమతులు రాగానే వెంటనే పనులు ప్రారంభించి, వర్షాకాలం నాటికి ముందే పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు విస్మరించవద్దు

ముఖ్యఅతిధిగా హాజరైన జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ తొమ్మిది నెలల పరిపాలన పూర్తికావస్తున్నా నేటికీ ఆటో రంగ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండగా కనీసం వాటిని గూర్చి ప్రస్తావన కూడా చేయకుండా రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం అత్యంత దారుణమని అన్నారు. వారికి ఇచ్చిన ప్రధాన వాగ్దానం ప్రతి ఆటో డ్రైవర్‌కు, కార్మికునికి రూ.15 వేలు ఇస్తామని, జీఓ నెంబర్ 21, 31లను రద్దు చేస్తామని, మోటారు రంగ కార్మికులకు అండదండలుగా నిలుస్తామని తదితర అనేక వాగ్దానాలను గుప్పించి నేడు వాటి గురించి కనీస ప్రస్తావన కూడా లేకపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంగా శ్రీనివాసరావు, ఆకిటి అరుణ్ కుమార్‌లు మాట్లాడుతూ గుంటూరు నగరంలో అత్యంత క్రమశిక్షణ కలిగినటువంటి సభ్యులు ఉన్న జీజీహెచ్ స్టాండ్ మహాసభలో నూతన నాయకత్వ ఎన్నిక ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతూ అన్ని స్టాండ్‌లకు ఆదర్శవంతంగా నిలుస్తుందని కొనియాడారు. రాబోయే రోజులలో ఆటో రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జరిగే ఉద్యమాలలో కీలకపాత్ర పోషించాలని, ఐకమత్యంగా సంఘ అభివృద్ధికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

నూతన నాయకత్వం ఎన్నిక:

మహాసభ అనంతరం యూనియన్ నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శివ, కార్యదర్శిగా యూసఫ్‌లను సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

వీఎంసీ ద్వారానే జీతాలు చెల్లించాలి

- మార్చి 11న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహాధర్నా జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ నగర అధ్యక్షులు ఆంజనేయులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని కాంట్రాక్టర్లకు దోచిపెట్టవద్దని, వారి జీతాలను నేరుగా నగరపాలక సంస్థే చెల్లించాలని ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కెఆర్.ఆంజనే యులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా డిమాండ్ చేశారు. స్థానిక హనుమాన్ పేట దాసరిభవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానంగా కూటమి ప్రభుత్వం ఆప్కస్‌ను రద్దుచేసి మున్సిపల్ శాఖ ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికుల బాధ్యత ప్రవేట్ ఏజెన్సీలకు అప్పగిస్తామనే మంత్రివర్గసభ్యుల ప్రకటించడంపై మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నద న్నారు. కార్పొరేషన్‌లో పనిచేసే ఔట్సోర్సింగ్ కార్మికులకు కార్పొరేషన్ చెల్లించే జీతాలను వేరొక సంస్థ ద్వారా కమిషన్లు చెల్లించి పొందాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఇకనుండి అయినా కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి నేరుగా కార్మికులకు వేతనాలు వీఎంసీనే చెల్లించాలన్నారు. మార్జిన్ మనీ పేరుతో కార్మికుల వేతనాల్లో దోచుకుంటున్నారని, తక్షణం ఏ విధమైన మినహాయింపులు లేకుండా చూడాలన్నారు. ప్రస్తుతం ప్రతినెల కార్మికుల జీతాల నుండి ఒక్క శాతం మార్జిన్ మనీ పేరుతో సుమారు రూ.225 వరకు కోత విధిస్తూ అదిచాలక రానున్న కాలంలో నాలుగు శాతం మార్జిన్ మనీ చెల్లించేందుకు చూస్తున్నారన్నారు. దీని ప్రకారం ప్రతినెలా రూ.900 కమీషన్ ప్రతి కార్మికుడు చెల్లించాల్సి రావటం దుర్మార్గమని పేర్కొన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరావు పాల్గొన్నారు.

ప్రభుత్వం మినుముకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : కౌలు రైతులకు లాభం చేకూర్చే మినుము పంట కు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలు కావలసిన పరిస్థితి ఏర్పడిం దని కృష్ణా జిల్లా కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లా డుతూ జిల్లాలో నల్ల బంగారంగా పిలుచుకునే అపరాలపంటైన మినుము పంట సాగు చేసిన రైతులు ప్రస్తుతం కూలీలతో, యంత్రాలతో పీకించి నూర్పిడి చేసుకుంటు న్నారని పేర్కొన్నారు. గత సీజన్లో మినుము ధర క్వింటాలు సుమారు రూ.9 వేలు ఉండగా ప్రస్తుతం రూ.7,500 నుంచి రూ.7,900ల వరకు ధర ఉందన్నారు. రైతులు గత ఏడాది కన్నా ప్రస్తుతం మినుము ధర తగ్గట తో రైతులు ఆందోళన చెందుతున్నారని వెల్లడిం చారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఉండేలా యుద్ధ ప్రాతిపాదికన చర్యలు చేపట్టి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి మినుము పంటను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని శీలం నారాయణరావు డిమాండ్ చేశారు.

మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న కలెక్టర్ డీకే బాలాజీ

విశాలాంధ్ర - చల్లపల్లి : జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం మోపి దేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు జిల్లా కలె క్టర్‌కు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం పలికారు. అనంతరం కలెక్టర్ ఆలయంలో భోజనం చేశారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు, బందరు ఆర్డిఓ కే స్వాతి తదితరులు కలెక్టర్ తో పాటు పాల్గొన్నారు.

కోమరవోలును సందర్శించిన నారా భువనేశ్వరి

విశాలాంధ్ర - గుడివాడ : దత్తత గ్రామమైన పామర్రు మండలంలోని కొమరవోలులో గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటిం చారు. గ్రామ పొలిమేరలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావులు నారా భువనేశ్వరికి స్వాగతం పలికారు. అనంతరం భువనేశ్వరి ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు నివాళులర్పించి. కొమరవోలులోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతం

విశాలాంధ్ర-పెడన: ఇంటర్మీడియట్ పరీక్షలు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్ లో 163 మంది విద్యార్థులకు గాను 157 మంది పరీక్షలకు హాజరు కాగా 6 గురు గైర్హాజరైనట్లు ప్రిన్సిపల్ రామారావు తెలిపారు. విజయానంద జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కేంద్రంలో 81 మంది విద్యార్థులకు 77 మంది హాజరు కాగా 4 గురు గైర్హాజరైనట్లు డిపార్ట్మెంట్ అధికారి డాక్టర్ ఎండి నిజాముద్దీన్ తెలిపారు.

గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవ ల్లేరు లోని వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసి టికల్ సైన్సెస్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి నాగలక్ష్మి మేనేజింగ్ డైరెక్టర్ ఐ ఎం ఐ ఎస్ ఫార్మాసిటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ విజయ వాడ నుండి విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చే 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళలు సమర్థతను సేవలను విజయాలను గుర్తించదానికి జరుపుకుంటున్నా మని తెలిపారు. ముఖ్య అతిధి డాక్టర్ వి నాగలక్ష్మి మాట్లాడుతూ సాధికారత అనేది మహిళలు మరియు పురుషులు ఒకరికి ఒకరు సాధించుకోవాల్సింది అని తెలిపారు. చివరిగా ముఖ్య అతిథిని మెమెంటో బహూకరించి సత్కరించారు. కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు ఉమెన్ ఎంపవర్మెంట్ అండ్ గ్రీవెన్స్ సెల్ ఉమెన్ ఎంపవర్మెంట్ అండ్ గ్రీవెన్స్ సెల్ చైర్ పర్సన్ కే పరిమళ, అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాభి, డాక్టర్ పి రవి, ప్రశాంతి, డాక్టర్ పి బాలకృష్ణ, బి సత్య శ్రీ, టి శ్రావణి, వి ఎల్ వినోద్ కుమార్, డాక్టర్ వి రజినీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ విజిలెన్స్ తనిఖీలు

297 సర్వీసులకు రూ.7.74 లక్షల అదనపు ఛార్జీల విధింపు 15 రోజుల్లోగా బిల్లులు చెల్లించకుంటే సర్ ఛార్జీలు చెల్లించాలి

విశాలాంధ్ర - చల్లపల్లి : విద్యుత్‌శాఖ విజిలెన్స్ తనిఖీలు శుక్రవారం చల్లపల్లి మండలంలో జరిగాయి. విద్యుత్ శాఖ ఉయ్యూరు ఈఈ డి.కృష్ణానాయక్, డీపీఈ విజిలెన్స్ ఈఈ సిహెచ్. వాసుల ఆధ్వర్యంలో చల్లపల్లి మండలం లక్ష్మీపురం సెక్షన్ పరిధిలో 32 బృందాలు తనిఖీల్లో పాల్గొ న్నాయి. గృహ, వ్యాపార సముదాయాలకు సంబంధించి 2086 సర్వీసులను తనిఖీచేసి 297 సర్వీసులకు అదనపు లోడు కింద రూ.7.74లక్షల అదనపు ఛార్జీలను విధించినట్లు ఈఈ కృష్ణానాయక్ తెలిపారు. గృహ విద్యుత్ వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి 50శాతం రాయితీ ఇస్తున్నట్లు ఈఈ తెలియచేశారు. ఈ రాయితీ మార్చి 1 నుంచి జూన్ 30 వరకు ఏపీఎస్పీడీసీఎల్ వెబ్సైట్లో గానీ, మీసేవ కేంద్రంలోగాని, విద్యుత్ ఉపకేంద్రంలోని అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవచ్చు న్నారు. ఈ స్కీంనందు ఒక కిలోవాట్‌కు డెవలప్మెంట్ ఛార్జీలు రూ.2వేలకు బదులుగా వెయ్యి రూపాయలు కడితే సరిపోతుందని తెలిపారు. విద్యుత్ బిల్లు మొత్తము, గడువు తేదీ తదితర సమాచారం సందేశాల రూపంలో పంపుట కొరకు మీ సర్వీసు జతపరిచిన మీ మొబైల్ నంబరు సరిచూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మొబైల్ నెంబరు తప్పుగా ఉంటే విద్యుత్ అధికారులను సంప్రదించాలన్నారు. చల్లపల్లి డిప్యూటీ ఈఈ పి.శివనాగేశ్వరరావు, అవనిగడ్డ, ఉయ్యూరు డిప్యూటీ ఈఈలు ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్ కు మహిళా ఉద్యోగులే అసలైన గర్వకారణ,వారు చిత్తశుద్ధి, అంకితభావంతో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్ కొనియాడారు. విజయవాడ డివిజన్ అధ్వర్యంలో శుక్రవారం డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్ఎం ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మహిళలు అందరికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ రైల్వేలు ప్రపంచంలోనే అతిపెద్ద ఉద్యోగులలో ఒకటని ,మహిళా సాధికారత కోసం మొదటి నుండి ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు.ఈ ప్రపంచంలో ప్రతి వ్యక్తికి తల్లి మొదటి కోచ్ అన్నారు. డివిజన్లో దాదాపు 66% మంది క్రిటికల్ సేఫ్టీ పోస్టులలో పని చేస్తున్నారని ఇది వారి సామర్థ్యానికి, పరాక్రమానికి అధికారంలో నాయకత్వం వహించే వారి సామర్థ్యానికి ప్రధాన సంకేతమని కొనియాడారు.రాష్ట్ర న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మై ప్రతాప్ మహిళలకు చట్టపరంగా ఉన్న హక్కులు,అనేక కేసుల వివరాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిపిఓ ఆనంద్ కట్టా, ఎస్సీఆర్ డబ్ల్యూడబ్ల్యూఓ వైస్ ప్రెసిడెంట్ వీణా చందన,ఏపిఓ పి.శ్రీనాథ్,ఇతర బ్రాంచి అధికారులు,మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ డైరీని ఆవిష్కరించిన మేయర్ భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ: నగర పాలక సంస్థ నూతనంగా ముద్రించిన 2025 డైరీని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి శుక్రవారం ఉదయం తమ చాంబర్ లో మునిసిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డైరీ మున్సిపల్ కార్పొరేషన్ సేవలన్నింటినీ సమగ్రంగా ప్రజలకు అందు బాటు లోకి తేవడానికి,రూపొందించబడిందని, నగర వాసులకు ఉపయోగపడే అన్ని ముఖ్యమైన సమాచారాన్ని ఇందులో పొందుపరిచారని తెలిపారు. కార్పొరేషన్ డైరీ ద్వారా ప్రజలకు మున్సిపల్ సర్వీసుల గురించి పూర్తి సమాచారం అందించారని, శుభ్రత, మౌలిక వసతులు, ఆరోగ్య, మరియు పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన పెంచేందుకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, ఇన్చార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే. సురేష్ బాబు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అసిస్టెంట్ కమిషనర్లు వెంకటేశ్వరరావు, హెలెన్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాంసపు వ్యర్థాలను వేయరాదు

– నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో చికెన్, మటన్ షాపుల నుంచి ఉత్పత్తి అవుతున్న మాంసపు వ్యర్థాలను చేపలకు ఆహారంగా వేయరాదని ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.సురేష్‌బాబు ఆదేశించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు వీఎంసీ కార్యాలయంలో చికెన్, మటన్, బీఫ్, ఫిష్ షాపుల యజమా నులతో వ్యర్థ నిర్వహణపై శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని మాంసపు షాపుల నుండి వచ్చే వ్యర్థాలను ప్రైవేటు వ్యక్తులు సేకరించి వాటిని చేపల చెరువులకు వాడుతున్నారని, అలా చేస్తే ప్రభుత్వ ఉత్తర్వులు 56, అనిమల్ హస్బెండరీ డైరీ డెవలప్మెంట్ అండ్ ఫిషరీస్ డిపార్ట్మెంట్ ప్రకారం మాంసపు షాపుల వ్యర్థాలను చేపల చెరువులకు వేయకూడదని ఆదేశాలున్నట్లు తెలిపారు. నగర పరిధిలో మాంసం షాపుల్లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం నిషేధమని, 120 మైక్రోన్లకంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్‌ను వాడరాదనీ, శానిటరీ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ టారన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్ రెడ్డి, ఏఎంహెచ్‌వోలు డా.బాబు‌శ్రీనివాస్, డా.గోపీ నాయక్, శానిటరీ సూపర్‌వైజర్లు, మాంసాహార షాపు యజమానులు పాల్గొన్నారు.

క్రీడలతో పోటీతత్వం

విశాలాంధ్ర- కూచిపూడి : క్రీడలు విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచుతూ మానసి కల్లాసాన్ని కలిగిస్తాయని కృష్ణా జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ వేమూరి పరిశుద్ధ రాజు పేర్కొన్నారు. శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి కృష్ణాజిల్లా అండర్ 16 ఎంపిక సందర్భంగా నిర్వహించిన బాలుర విభాగ కబడ్డీపోటీలను ప్రారంభించారు, అలాగే బాలికల విభాగం కబడ్డీ పోటీలను ఎంఈఓ-1 ఎం శివశంకర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని 37 పాఠశాలల నుంచి వచ్చిన 150 మందికి పైగా పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 కె శ్రీలక్ష్మి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పసుపులేటి శివ కోటేశ్వరరావు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు రామారావు, మండలి మనోహరి, ఉపాధ్యాయులు జాకీర్ అహమ్మద్, మేకా రాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలు ఉత్కంఠ భరితంగా రసవత్తరంగా సాగాయి.

అగ్నిప్రమాద బాధితులకు మైత్రీ ఫౌండేషన్ సాయం

విశాలాంధ్ర-మచిలీపట్నం: స్థానిక మూడు స్తంభాల సెంటర్లో నిన్న మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా 3 కుటుంబాలు రోడ్డున పడిన విషయం తెలుసు కున్న మైత్రీ ఫౌండేషన్ ప్రతినిధులు సాయం చేయాలనే ఉద్దేశంతో శుక్రవారం బాధిత కుటుంబాలకు 2 నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు బందరు ట్రాఫిక్ ఎస్ ఐ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. మైత్రీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు గత కొంతకాల ంగా చూస్తున్నానని చాలా మంచి కార్యక్రమాలు చేస్తు న్నారని, అగ్నిప్రమాదం జరిగిన 24 గంటలు కూడా గడవక ముందే సాయం చేయడం అనేది చాలా గొప్ప విషయం అని ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం అందించాలని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్ కార్యదర్శి రాధకృష్ణ సభ్యులు వక్కంటి రమాదేవి, అనిల్, నిరంజన్‌రావు, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటుతున్న మహిళలు

– మహిళా దినోత్సవ వేడుకల్లో డీసీపీ కెజివి సరిత

విశాలాంధ్ర-విజయవాడ: ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మహిళలు సత్తా చాటుతున్నారని నగర పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ డీసీపీ కెజివి సరిత పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు అడ్మిన్ డీసీపీ కె.జి.వి.సరిత కమిషనరేట్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పరిపాలనా విభాగ మహిళా సిబ్బందికి చీరలు బహుకరించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్య, ఉద్యోగం, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళల ప్రాతినిధ్యం రోజురోజుకు పెరుగుతుందని, కుటుంబ ఆర్థిక భారాన్ని సైతం భరిస్తూ, ఉన్నత శిఖరాలను చేరుకుని పురుషులతో తామేమీ తీసిపో మని మహిళలు చాటిచెబుతున్నారని వివరించారు. ఎన్నో అద్భుతాలు సాధించడం ఇది గర్వకారణమని సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకొని కుటుంబం పట్ల అత్యంత బాధ్యతగా మెలిగేది స్త్రీయే అని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించ డానికి అవకాశం ఇచ్చిన నగర పోలీసు కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా విభాగం ఏ.ఓ. సునీత, పరిపాలనా విభాగ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగాధర్, అసోసియేషన్ సంఘ సభ్యులు జి శేషారత్నం ,జి.కళ్యాణి , ఏవీఎన్ఎస్ కళ్యాణి, ఆనంద్, నగేష్ , పెరుమాళ్ , బుచ్చయ్య , ఫ్రాన్సిస్, శ్రీనివాస్ తదితరులతో పాటు పరిపాలనా విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు చైతన్య వంతులు కావాలి

విశాలాంధ్ర -పమిడిముక్కల: ప్రతి మహిళా చైతన్య వంతులు కావాలని అంగన్వాడీ సూపర్వైజర్ మన్నే ఝాన్సీ అన్నారు.కృష్ణాపురం కొత్త హరిజన వాడ అంగన్వాడీ కేంద్రం లో మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి ఒకట వ తేదీ నుంచి ఎనిమిదవ తేదీ వరకు మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పి.ఆనంద కుమారి, తల్లులు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర- గంపలగూడెం: స్థానికంగా ఉన్న ఏపీ మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఆర్. శైలజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి, ఈ దరఖాస్తులు కోరుతున్నట్లు వివరించారు. ఈనెల 24వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని వివరిస్తూ, అదనపు సమాచారానికి 7032996467 సెల్ నెంబర్ ను సంప్రదించాలని ప్రిన్సిపల్ ఆర్. శైలజ తెలియజేశారు.

మేడూరులో పశువులకు గాలి కుంటు టీకాలు

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని మేడూరు గ్రామ ంలో శుక్రవారం నాడు పశువులకు గాలి కుంటి వ్యాధికి టీకాలు పశువులకు అందజేశారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి నిర్వహించినట్లు డా. అభిలాష్ తెలిపారు. ఈ వ్యాధి వచ్చిన తరువాత వైద్యం కంటే రాక ముందు నివారణ టీకాలు వేసుకోవడం మంచిదని,ఈ వ్యాధి ఒక్కసారి వస్తే పాల ఉత్పత్తి తగ్గడం,చివరి ఆఖరి దశలో ఈసుకుపోవడం మరియు గిట్టలు ఊడిపోవడం లాంటివి జరిగి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన తెలిపారు.

పేదరికం లేని సమాజం లక్ష్యంగా పీ4 సర్వే

విశాలాంధ్ర - పెదపారుపూడి : పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్య ంత ప్రతిష్ఠాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్ట నర్ షిప్ పీ4 సర్వేకు రూపకల్పన చేయటం జరిగిందని ఇన్చార్జి ఎంపీడీవో వంగ శ్రీనివాస్ శుక్రవారం అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ఈ విషయమై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుండి మండలంలో అన్ని గ్రామాలలో ఈ సర్వే జరుగుతుందని అన్నారు. పీ4 సర్వే వలన ప్రస్తుతం అందుకుంటున్న పథకాలపై ఎలాంటి ప్రభావం చూపదని ఆయన స్పష్టం చేశారు.

తడి - పొడి చెత్త పై అవగాహన

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని అంగలూరు గ్రామంలో శుక్రవారం డ్వాక్రా మహిళలకు తడి చెత్త - పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ మండల స్పెషల్ ఆఫీసర్ జి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియను, చెత్త నుంచి సంపదన సృష్టించే విధానాన్ని మహిళలకు వివరించారు. ప్రతిరోజు ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం పక్కాగా జరగాలని సిబ్బందికి సూచిం చారు. అనంతరం సంపద సృష్టి తయారీ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో టి. విజయ సారధి పంచాయతీ కార్యదర్శులు వి. ఎలీషా రావు ఏ జె ఎల్ నరసింహారావు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పన్ను చెల్లించని ఇళ్లకు కనెక్షన్లు తొలగింపు

- 2శాతం వడ్డీ పడకుండా సకాలంలో పన్నులు చెల్లించండి...
- డిప్యూటీ కమిషనర్ జి సృజన

విశాలాంధ్ర-కార్పొరేషన్: నగరంలో ఇంటి, డ్రైనేజీ, ఖాళీ స్థలం, నీటి పన్నులు చెల్లించనివారిపై నగర పాలక సంస్థ చర్యలు చేపట్టింది. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరం లో ఎక్కువ మొత్తం లో పన్ను బకాయిలు ఉన్న వారి ఇంటి కుళాయి కనెక్షన్లు, డ్రైనేజీ కనెక్షన్లు శుక్రవారం రెవెన్యూ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన మాట్లాడుతూ వన్ టౌన్, కొత్తపేట, రైల్వే స్టేషన్, గవర్నర్పేట, వాంబే కాలనీ, గాంధీ నగర్, పటమట, కరెన్సీ నగర్ తదితర ప్రాంతాల్లో ఎక్కువ పన్ను బకాయిలు ఉన్న ఇళ్లకు నీటి డ్రైనేజ్ కనెక్షన్లు తొలగించారని తెలిపారు. ప్రజలందరూ పన్నులను సకాలంలో చెల్లించి విజయవాడ నగరా భివృద్ధికి తోడ్పడాలని, ప్రజల సౌకర్యార్థం మార్చి 31 వరకు సెలవు రోజుల లలో కూడా విజయవాడ నగర పాలక సంస్థ అన్ని క్యాష్ కౌంటర్లు ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 వరకు అందుబాటులో ఉన్నాయని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు. మార్చి 31లోపు ఖాళీ స్థలం, ఇంటి, డ్రైనేజ్, నీటి పన్నులు చెల్లించి, అదనపు 2% వడ్డీ పడకుండా చూసుకోవాలని అన్నారు. సెలవు రోజులలో కార్పొరేషన్ క్యాష్ కౌంటర్లు అందుబాటులో ఉంటాయని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

తేదీలోపు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఎన్నికల తర్వాత రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లాలో టీడ్కో లబ్ధిదారులతో అర్జీలు పెట్టించి, మండల కేంద్రాలకు పిలుపు నివ్వగా స్వచ్ఛందంగా అనేక ప్రాంతాలలో వేలాదిగా కలిసి వచ్చారని, ప్రజలో ల్కెళ్లటానికి అవకాశం ఉందని తెలిపారు. సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వర రావు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం మార్చి 15 గడువులోపు లోపు చెల్లింపులకి ప్రయత్నించాలని, ఉద్యమ అవసరాల నిమిత్తం పార్టీ నిధిని మార్చి 31 లోపు పూర్తి చేసేందుకు నిర్దిష్ట ప్రణాళికతో కృషి చేయాలని, దీర్ఘకాలిక లక్ష్యంతో కొండ ప్రాంతాల రెవిన్యూ రిజిస్ట్రేషన్ ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నామని, సన్నద్ధం కావాలని పలు తీర్మానాలను వివరించారు. ముందుగా అసువులు బాసిన కార్యకర్తలకు సంతాపాన్ని తెలిపారు. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శులు లంకా దుర్గారావు, నక్క వీరభద్రరావు, కోశాధికారి మూవీ సాంబశివరావు, కార్యదర్శి వర్గ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, వివిధ డివిజన్ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

- ఎంపీ కేశినేని చిన్ని

విశాలాంధ్ర-విజయవాడ: పార్లమెంట్ పరిధిలోని తూర్పు,పశ్చిమ, సెంట్రల్, తిరువూరు నియోజకవర్గాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.18 లక్షల 19 వేల 622 విలువైన 17 చెక్కులను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శుక్రవారం గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో అందజేశారు. లబ్ధిదారులకు చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సందేశ పత్రాలను కూడా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అందజేశారు. నగర పరిధిలో పగిడిపల్లి రవితేజ కి రూ.3,76,894లు, గోక వసంతకుమారికి రూ.2,70,400 లు, మేడగుర్తి స్వాతికి రూ.1,02,049 లు, వల్లభనేని రమాదేవికి రూ.1,62,000 లు, కాకర్ల సుమతి కి రూ.37,600 లు, షేక్ బాబి జాన్ కి రూ.50,000 లు, యెర్నింటి అచ్చన్న కి రూ.65,948 లు, షేక్ కాజా కి రూ.50,603 లు, సమయమంతుల నాగ వెంకట బాల మురళీధర్ రూ.42,085 లు, సుజన్ ముల్క్ మహేష్ కి రూ.31,192 ల చెక్కులు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరయ్యాయి.

జిల్లా సదస్సును జయప్రదం చేయండి

- మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవప్రదమైన జీవితం-మహిళలకు సమానహక్కుల సాధన కోసం ఈ నెల 8వ తేదిన ఉదయం 10 గంటలకు గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోని వీఎస్కే హాలులో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సదస్సుకు ముఖ్యఅతిధులుగా ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల, సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, ఏఐఎల్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జె.నరసింహారావు, డాక్టర్ బి.పుష్ప ప్రియాంక, డీఎల్ఎస్ఏ ప్యానల్ అడ్వకేట్ గొనుపు శ్యామల, ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు తదితరులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఈ సదస్సులో జిల్లాలో ఉన్న మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

శేషు మాధవికి జాతీయ అవార్డు

విశాలాంధ్ర- గన్నవరం : సేవ చేసిన వనిత-సాధి స్తుంది ఘనత అని కేంద్ర మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఎస్ వేణుగోపాలా చారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ వారు నేడు హైదరా బాద్ బిర్లా సైన్స్ సెంటర్ నందు నిర్వహించిన జాతీయ అవార్డుల కార్యక్రమంలో ఇన్స్పైరింగ్ విమెన్ పేరిట జాతీయ అవార్డును గత పది సంవత్సరాలుగా అనాధ వృద్ధులను, బాలలను చేరదీసి వారికి అండగా నిలబడి వారి అభివృద్ధికి విశేష కృషి సలిపిన గన్నవరానికి చెందిన శ్రీమతి కానూరి శేషు మాధవికి జాతీయ అవార్డును బహుకరించారు. కానూరి శేషు మాధవి జీవితం ఎంతమందికి స్ఫూర్తిని కలిగిస్తుందని పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అద్దంకి రాజా అన్నారు.

నున్న హై స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): విజయవాడ రూరల్ మండలం నున్నలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, ఆయాలు, వంట ఏజెన్సీ సభ్యులను ఘనంగా సత్కరించారు. మహిళా శక్తి యెదుట ఏ శక్తీ నిలువలేదని తెలిపారు. పాఠశాల స్టాఫ్ సెక్రటరీ పీ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు సురేష్, నళినీరామ్, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధి, పాఠశాలకు ప్రధాన దాత నరెడ్ల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబనతోనే మహిళాభ్యుదయం

- అవార్డుల ప్రదానోత్సవంలో వక్తలు

విశాలాంధ్ర-విజయవాడ: మహిళలకు ఆర్థిక స్వాలంబన తప్పనిసరని, లింగ వివక్షను రూపుమాపినప్పుడే మహిళాభ్యుదయం సాధ్యమని వక్తలు స్పష్టం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యాఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బందమూడి హనుమాయమ్మ డిగ్రీ కళాశాలలో జరిగిన 2025 ఉమెన్ అచీవర్స్ అవార్డ్స్ ప్రధానోత్సవం వేడుకగా జరిగింది. ముఖ్యఅతిథులుగా జిడబ్ల్యూసి మాజీ చైర్పర్సన్ సుగుణా రాణి, రేపటి కోసం తెలుగు దినపత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ జి. చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. సంస్థ చైర్పర్సన్ అనురాధ నాయుడు సంస్థ లక్ష్యాలను వివరించారు. అవార్డు గ్రహీతలను దుశ్శాలువలతో సత్కరించి, మెమోంటోలు అందజేశారు. సంస్థ వ్యవస్థాపక సభ్యురాలు చందన, షేక్ అమీరున్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

శివపార్వతి నగర్‌లో యువకుడిపై దాడి

విశాలాంధ్ర- విజయవాడ(క్రైమ్): పార్కింగ్ విషయమై వివాదంలో ఒయువకుడిపై 20మంది మూకుమ్మడి దాడి చేసిన ఘటనం శుక్రవారం యన మల కుదురు శివపార్వతి నగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ ప్రాంతంలోని ఒ అపార్టుమెంట్‌లో యువకుదు రబ్బానీ తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. బయట వ్యక్తి వీరయ్య తన కారును అపార్ట మెంట్‌లో పార్కింగ్ చేసు కుంటున్నారు. ఈ విషయమై వీరయ్య, రబ్బానీ ఇరువురి మధ్య వివాదం చోటుచేసుకుంది. దీంతో కొబ్బరి బోండాలు నరికే కత్తితో రబ్బానీ పైదాడికి ప్రయత్నించిన వీరయ్య భయంతో తన ఫ్లాట్ లోకి పరుగెత్తి తలుపు వేసుకుని పోలీసులకు రబ్బానీ సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్న తరువాత కిందకు వచ్చిన రబ్బానీపై వీరయ్య, అపార్టుమెంట్‌లో ఉంటున్న అతని అనుచరులు, బయట నుంచి వచ్చిన స్నేహితులు 20 మంది మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. రబ్బానీని చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బీభత్సం సృష్టించడంతో అపార్టుమెంట్ వాసులు, భయంతో వణికిపోయారు.

సర్వీస్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఫుజిట్సు జనరల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వినియోగదారులకు ప్రీమియం సర్వీస్ అందించేందుకు ప్రతి రాష్ట్రంలో ప్రీమియం సర్వీస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తోందని, అందులో భాగంగా విజయవాడలో తొమ్మిదో సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు సంస్థ సేల్స్ అండ్ సర్వీస్ డైరెక్టర్ తకేషి హోరూకి, సర్వీస్ కన్సల్టెంట్ ఆర్ కుమరేంద్రన్ తెలిపారు. తమ బ్రాండ్ ప్రీమియం బ్రాండ్ అని, వినియోగదారులతో పాటు, ఇండస్ట్రీలో కూడా బాగా గుర్తింపు పొందిన సంస్థ అని చెప్పారు. 55 డిగ్రీల ఉష్ణోగ్రతలో కూడా తమ సంస్థ ఎయిర్ కండీషనర్లు పని చేస్తాయని, అది తమ బెంచ్ మార్క్ అని పేర్కొన్నారు. విజయవాడ సీతారాంపురం చాపరాల వారి వీధిలో ఓ జనరల్ ప్రీమియం సర్వీస్ పార్టనర్ అయిన సిపివి ఎలక్ట్రానిక్స్ ఎల్ఎల్పీ సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేసారు. ఫుజిట్సు జనరల్ ప్రైవేట్ లిమిటెడ్ సేల్స్ అండ్ సర్వీస్ డైరెక్టర్ తకేషి హోరూకి, ఫుజిట్సు జనరల్ ప్రైవేట్ లిమిటెడ్ సర్వీస్ కన్సల్టెంట్ ఆర్ కుమరేంద్రన్ ముఖ్య అతిథులుగా విచ్చేసారు. రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి సర్వీస్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం సర్వీస్ సెంటర్ కార్యాలయం అంత పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించేందుకు ప్రతి రాష్ట్రంలో ప్రీమియం సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేస్తోందని, అందులో భాగంగా విజయవాడలో తొమ్మిదో సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేసామన్నారు. 55 డిగ్రీల ఉష్ణోగ్రతలో కూడా తమ సంస్థ ఎయిర్ కండీషనర్లు పని చేస్తా యని, అది తమ బెంచ్ మార్క్ అని పేర్కొన్నారు. 58 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జనరల్ ఎయిర్ కండిషనర్లు పనిచేస్తాయని, చల్లదనాన్ని ఇస్తాయన్నారు. తమ వినియోగదారులకు ఉత్తమమైన సేవలను అందించాలనే లక్ష్యంతో సర్వీస్ సెంటర్లు ప్రారంభి స్తున్నామన్నారు. వినియోగదారుడు ఏసీ కొనుగోలు చేస్తే ఇన్స్టలేషన్ , ప్రివెంటివ్ మైన్టెనెన్సు, బ్రేక్ డౌన్ వంటి సేవలు అన్ని ఈ సర్వీస్ సెంటర్ల ద్వారా అందించడం జరుగుతుంద న్నారు. ఏపీలో తొలి సర్వీస్ సెంటర్ ను దేశంలో 9 వ సర్వీస్ సెంటర్ ను విజయవాడలో ప్రారంభించామని, రాబోయే రోజుల్లో దేశంలో మరో 12 సర్వీస్ సెంటర్లు ప్రారంభిస్తామన్నారు. విజయవాడలో సర్వీస్ పార్టనర్ లు అయిన చలం, పృథ్వి వినియో గదారులకు మంచి సర్వీస్ అందిస్తారని ఆకాంక్షించారు. అనంతరం సర్వీస్ పార్టనర్లు చలం, పృథ్వి మాట్లాడుతూ జనరల్ సంస్థ ప్రీమియం సర్వీస్ పార్టనర్ అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సర్వీసులు అందిస్తామని తెలిపారు.

రేపు 'మహిళలకు ఉచిత వైద్య శిబిరం-ఆరోగ్య అవగాహన సభ

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక బ్రాడీపేటలో ఉన్న ఎస్‌హెచ్‌ఓ సమావేశ హాలు నందు ఈ నెల 9వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మహిళలకు ఉచిత వైద్య శిబిరం-ఆరోగ్య అవగాహన సభ సర్వీస్ హెల్ప్ ఆర్గనైజేషన్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వహణ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్, పావులూరి రమేష్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రముఖ స్త్రీల ప్రసూతి, సంతాన సాఫల్య వైద్య నిపుణులు డాక్టర్ డి.పద్మజ ఈ శిబిరం నందు పాల్గొంటారని, అలాగే మహిళల ఆరోగ్య పరిరక్షణ ప్రయోజనార్థం ఈ నెల 31వరకు అతి తక్కువ ఖర్చుకే మహిళలకు సంబంధించిన అన్ని రకాల హార్మోన్స్ పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, కేవలం 1250 రూపాయలకే 86 పరీక్షల కంప్లీట్ హెల్త్ చెకప్ నిర్వహిస్తామన్నారు. అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

రేపు ఆరోగ్య సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అవగాహన సంస్థ గత పదిహేను సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్య సభలలో భాగంగా ఈ నెల 9న ఆదివారం ఉదయం 11 గంటలకు అవగాహన కార్యాలయంలో 'ఆరోగ్య సభ' నిర్వహిస్తారని ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సభకు ప్రముఖ సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ కె.నీరజ ప్రధాన వక్తగా పాల్గొంటారన్నారు. అల్జీమర్స్ వ్యాధి, మైగ్రేన్, పార్కిన్సన్స్ వ్యాధి, బ్రెయిన్ స్ట్రోక్, బ్రెయిన్ ఇంజూరి, స్పైనల్ కార్డ్ ఇంజూరి, వెన్నునొప్పి, మెడనొప్పి, వణుకు, తిమ్మిరి తదితర వ్యాధులపై డాక్టర్ నీరజ మాట్లాడతారన్నారు. సభను ఆరోగ్యాభిలాషులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అబ్రహం 102వ జయంతి సభ

విశాలాంధ్ర-తెనాలి : నూతక్కి అబ్రహం 102వ జయంతి సభ శుక్రవారం కొత్తపేట పెన్షనర్స్ భవనంలో జరిగింది. ముఖ్య అతిథులుగా తెనాలి తహశీల్దార్ గోపాలకృష్ణ, డిఎస్పీ జనార్ధనరావులు పాల్గొని మాట్లాడుతూ గుర్రం జాషువాతో కలసి తన కలానికి పదును పెట్టి సమాజంలో జరిగే అసమానతలకు ఎక్కుపెట్టిన అబ్రహంను కొనియాడారు. ఆయన ఈ ప్రాంత వాసి కావడం ఈ ప్రాంతానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చాయన్నారు.

కార్యక్రమంలో విశ్రాంత జ్యుడీషియల్ అధికారి ఉన్నం యేసేబులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మారావు, మాస్ రాష్ట్ర కన్వీనర్ కూచిపూడి మోహన్, న్యాయవాది సుద్దపల్లి మురళీధర్, డెస్క్ నిర్వాహకులు యడ్లపల్లి రవికిరణ్, కొలకలూరి పాపారావు, శీలం వినయ్, సోపాటి శ్రీను, పీటర్ పాల్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా అబ్రహం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేడు మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర - దాచేపల్లి : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరుగుతుందని ఇన్చార్జి ఎంపీడీఓ పప్పుల రత్నం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో తాగునీటి ఎద్దడితో పాటు వివిధ అంశాలపై చర్చించనున్నారు. కావున సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

విటోపియా వార్షిక క్రీడల, సాంస్కృతిక ఉత్సవం ప్రారంభం

విశాలాంధ్ర-తుళ్లూరు : విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని, అవి విద్యార్థుల మానసికాభివృద్ధికి ఎంతో దోహద పడతాయని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. విటోపియా 2025 వార్షిక క్రీడల, సాంస్కృతిక ఉత్సవం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. అనంతరం సంగీత, నృత్య విభాగాలలో మొదటి దశ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా 'వసుదైక' అనే వివిధ రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబించే సాంప్రదాయ ర్యాలీతో ఉత్సవం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే విటోపియ వంటి క్రీడల, సాంస్కృతిక ఉత్సవం ద్వారా విద్యార్థులు తమ క్రీడా, సాంస్కృతిక ప్రతిభను పెంపొందించుకోవటానికి సాధ్యపడుతుందని తెలియచేశారు. వీఐటీ వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాథన్ మాట్లాడుతూ విటోపియా 2025 వార్షిక క్రీడల, సాంస్కృతిక ఉత్సవంలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలియచేశారు. వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కోటా రెడ్డి మాట్లాడుతూ విశ్వ విద్యాలయం సాధిస్తున్న ప్రగతిని గూర్చి వివరించారు. సాయంత్రం జరిగిన ప్రాషోలో సెహరి బ్యాండ్, స్వరాగ్ బ్యాండ్, డీజే పరోమాల సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డాక్టర్ కృష్ణ సామి(విటోపియా కన్వీనర్), డాక్టర్ ఖాదీర్ పాషా(స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్), విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక ఆహ్వానితులు, అతిథులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూములపై హక్కు కల్పించండి: గిరిజనులు

విశాలాంధ్ర-కారంపూడి: తాతల, తండ్రుల నుంచి వచ్చిన భూములపై తమకు హక్కు కల్పించాలని గిరిజన రైతులు వేడుకుంటున్నారు. శుక్రవారం ఆమేరకు తహశీల్దార్‌ను కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. మండలంలోని సింగరుట్ల తండా వాసులు సుమారు రెండు వందల కుటుంబాలు తమ తాతల నుండి 4తరాలుగా వారసత్వంగా తీసుకున్న భూములను సాగు చేసుకుంటున్నామని తెలిపారు. తండా పరిధిలో సుమారు 362 ఎకరాలు సాగు చేసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం మాకు తండాలో అన్ని మౌళిక సౌకర్యాలు కల్పించిందన్నారు. పొలాలు సాగు చేసేందుకు బోర్లు, విద్యుత్‌ను అందించిందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా మేము సాగు చేసుకుంటున్నా భూములపై మాకు శాశ్వత హక్కు కల్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మాకు భూములపై హక్కు కల్పించాలని వారు వేడుకుంటున్నారు.

ఫారం 5 నోటీసులను జారీ చేశాం... తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్

సింగరుట్ల తండాకు చెందిన గిరిజనులు నివాసం ఉంటున్న ప్రాంతం, వారు సాగు చేసుకుంటున్న భూముల తాలుకు పత్రాలను నెల రోజుల వ్యవధిలో రెవిన్యు కార్యాలయం నందు అందచేయాలని నోటీసు జారీ చేశామని తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. సింగరుట్ల తండా ప్రాంతం అగ్రహారం భూములు ఎండోమెంట్ శాఖకు చెందినవిగా ఆ శాఖాధికారులు తెలుపుతున్నారన్నారు. ఆ భూములను గిరిజనరైతులు 4 తరాలుగా సాగు చేసుకుంటున్నామని రైతులు తెలిపారన్నారు. వారి వద్ద ఉన్న పత్రాలను పరిశీలించి నివేదికను కలెక్టర్ కార్యాలయానికి అందచేస్తామన్నారు. గిరిజన రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.

10న వ్యవసాయ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : రైతు, కౌలు రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక, కూలీ రైతు సంఘాల పిలుపుమేరకు చుట్టుగుంట సెంటర్‌లో ఈ నెల 10వ తేదీన ధర్నా నిర్వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి తెలిపారు. స్థానిక ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో రైతు సంఘ నాయకులు కలుసుకొని ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించాలని, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు రుణమాఫీ చేయాలని, కేరళ తరహాలో రైతు రుణ విమోచన చట్టం చేయాలని ఆయన కోరారు. మిర్చి సాగు రైతు లకు వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తలు నిత్యం క్షేత్రస్థాయిలో సలహాలు సూచనలు ఇస్తూ రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. పంట కాలవలు, డ్రైన్లు ఎత్తిపోతల పథకాల మరమ్మత్తు పనులు ప్రభుత్వం నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతు జిల్లా కార్యదర్శి పీవీ జగన్నాథం, అధ్యక్షులు కె.విఠల్ రెడ్డి, ప్రత్తిపాడు నియోజకవర్గ రైతు సంఘ కార్యదర్శి ముప్పాళ్ల అమరలింగేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు, సహాయ కార్యదర్శి సోమేపల్లి వీరాంజనేయులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫేర్వెల్ డే

విశాలాంధ్ర- పెదనందిపాడు : స్థానిక అశోక ఉన్నత పాఠశాల నందు పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం ఫేర్‌వెల్ డే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తహసీల్దార్ పి.శంకర్ బాబు, ఎంఈఓ ముద్దన శ్రీనివాసరావులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అతిథులను పాఠశాల కరస్పాండెంట్ పి.లక్ష్మీనారాయణ సన్మానించారు. సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యూషన్ పాయింట్ ఏర్పాటు

విశాలాంధ్ర- పెదనందిపాడు : మండల పరిధిలోని పాలపర్రు గ్రామంలో ఏ.ఎస్.ఎన్.హెచ్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు జంపని రఘురాం, తదితరులు 1 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థుల కొరకు ఇద్దరు టీచర్లను నియమించి ట్యూషన్‌పాయింట్ ఏర్పాటు చేసినట్లు పర్యవేక్షకులు దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-పెదనందిపాడు : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని కట్రపాడు గ్రామంలో ఎస్సీకాలనీ నందు అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం గ్రామ మహిళా పోలీస్ మాధవి మహిళలకు బాల్య వివాహాలపై.. మహిళ చట్టాలపై అవగాహన కలిగించారు. వైద్యశాఖ నుంచి స్వాతి మాట్లాడుతూ ఆడ భ్రూణ హత్యలు నేరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు డి.కమల, కె.పుష్పావతి, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-దాచేపల్లి : విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. దాచేపల్లిలో కొత్త బజారు, నగర పంచాయతీ కార్యాలయం వీధి, ఎస్సీబి ప్రాంతంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం3 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సమాజానికి కొత్త అవకాశాలు అందిస్తోంది

ల్లాయిడ్ హెల్త్ కేర్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ప్రెసిడెంట్ మహేష్ కవథేకర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : టెక్నాలజీ, సస్టైనబిలిటీ పరంగా మేనేజ్‌మెంట్ విభాగం రూపాంతరం చెందుతూ.... పరిశ్రమలకు, వ్యాపారాలకు, సమాజానికి కొత్త అవకాశాలు అందిస్తోందని ల్లాయిడ్ హెల్త్ కేర్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ప్రెసిడెంట్ మహేష్ కవథేకర్ అన్నారు. ఈ మార్పులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా విద్యార్థులు మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ల్లాయిడ్ హెల్త్ కేర్ ఆర్థిక సౌజన్యంతో 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నావిగేటింగ్ ద ఫ్యూచర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విత్ టెక్నాలజీ అండ్ సస్టైనబిలిటీ' అనే అంశంపై రెండు రోజుల పాటు బ్లెండెడ్ మోడ్‌లో నిర్వహించే అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మహేష్ కవథేకర్ మాట్లాడుతూ ఆటోమేషన్, ఏఐ, డేటా ఎనలిటిక్స్ ద్వారా వ్యాపార నిర్వహణ మరింత సమర్థవంతంగా మారుతుందన్నారు. నిర్ణయాలు వేగంగా, కచ్చితంగా తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా అనలిటిక్స్ ద్వారా పరిశ్రమలు పూర్తిగా డిజిటల్ పరివర్తన చెందుతాయన్నారు. ప్రొడక్షన్, లాజిస్టిక్స్‌లో ఖర్చులు తగ్గుతాయన్నారు. నూతన సస్టైనబుల్ విధానాలు, పునరుత్పాదక ఇంధన వినియోగం పెరుగుతాయని తెలియజేసారు. కర్బన్ ఉద్గారాలను తగ్గించి, ఆర్థిక, పర్యావరణ సమతుల్యతను సాధించవచ్చునని తెలియజేసారు. ఏఐ ఆధారిత సరఫరా వ్యవస్థలు వాడటం వల్ల ఖర్చు తగ్గించడంతో పాటు సమయాన్ని కూడా ఆదా చేయవచ్చునని తెలిపారు. టెక్నాలజీ ఆధారిత మేనేజ్‌మెంట్ వల్ల స్మార్ట్ సిటీల అభివృద్ధి వేగవంతమవుతుందని చెప్పారు. జోధ్‌పూర్‌లోని ఐఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రిష్ణ కుమార్ బలరామన్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఆటోమేషన్, డేటా ఆధారిత వ్యూహాల రూపకల్పన వల్ల మార్కెటింగ్, ప్రొడక్షన్, వినియోగదారుల విశ్లేషణ మరింత మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో అనంతపురం జేఎన్‌టీయూ ప్రొఫెసర్ టి.నారాయణ రెడ్డి, పటియాలలోని థాపర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ రవికిరణ్, గుంటూరు డివిజన్ ఐటీసీ హెచ్ఆర్ జనరల్ మేనేజర్ దెబాసిష్ హైత్, నాగ్‌పూర్‌లోని ఐఐఎం ప్రొఫెసర్ స్వామి పెరుమాండ్ల, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

కల్చరల్ ఫెస్ట్ వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక గీతాంజలి హైస్కూల్, లీడ్ స్కూల్స్ వారు కల్చరల్ ఫెస్ట్‌ను సంయుక్తంగా శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గీతాంజలి విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఎండ్లూరి శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు మంచి నడవడికతో ఉన్నత స్థాయికి చేరుకొని జీవితంలో తమ లక్ష్యాలను నెరవేర్చుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తేవాలని పిలుపునిచ్చారు. మంచి అలవాట్లను అలవర్చుకొని మార్గదర్శకంగా నిలవాలని కోరారు. అనంతరం చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ టి.కృష్ణవేణి, కరాస్పాండెంట్ వై.లక్ష్మణ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ బహూకరణ

విశాలాంధ్ర - వినుకొండ : చెప్పిన మాట మేరకు స్థానిక బీసీ గురుకుల పాఠశాలల్లో వసతుల కల్పనపై ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దృష్టి పెట్టారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనకు కేంద్రాలుగా ఉన్న గురుకులాలకు తమవంతు సహాయసహకారాలు అందిస్తామన్న హామీ మేరకు వినుకొండ నరసరావుపేట రోడ్డులోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల వసతిగృహానికి శుక్రవారం శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 55 అంగుళాల టీవీని బహూకరించారు. జీవీ ఆంజనేయులు తరఫున శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ప్రతినిధులు సీనియర్ మేనేజర్ జీవీ రమణారావు, మేనేజర్ రమేష్, టీడీపీ నాయకులు టీవీని వసతిగృహ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు జీవీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పి.అయుబ్ ఖాన్, లాయర్ శ్రీను నాయక్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

9న జీ తెలుగు డ్రామాజూనియర్స్ సీజన్ 8 ఆడిషన్స్

విశాలాంధ్ర-గుంటూరు : ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే ఛానల్ జీ తెలుగు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగురాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామాజూనియర్స్ సీజన్ 8ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించిందన్నారు. ఈ సందర్భంగా ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్కి ఆహ్వానిస్తోందన్నారు. -డ్రామా జూనియర్స్ సీజన్ 8 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకుఅద్భుత అవకాశం అందిస్తోందన్నారు. 4 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభనునిరూపించుకునేందుకు చక్కని అవకాశం జీ తెలుగు అందిస్తోందన్నారు. మీ పిల్లలకు నటనపైఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయడానికి ఇది గొప్ప అవకాశమన్నారు. జీ తెలుగు డ్రామా జూనియర్స్తో పాటు చక్కగా పాటలు పాడి అలరించేపిల్లలకోసం ఆన్గ్రౌండ్ ఆడిషన్స్ నిర్వహించనుందన్నారు. నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్న పిల్లలకూ అద్భుత అవకాశంఅందిస్తోందన్నారు. ఈ ఆడిషన్స్ ఈనెల తొమ్మిదవ తేదీ, గాంధీనగర్ లో నిజాంపురం హోటల్లో, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే 9032581717 నెంబర్ ని సంప్రదించాలన్నారు.

తాగునీటి సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపాలి: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : నియోజకవర్గంలో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని, వేసవి దృష్ట్యా సాధ్యమైనంత మేరకు ముందే మేల్కొని చర్యలు చేపట్టాలని అధికారులను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశించారు. నియోజకవర్గంలో బొల్లాపల్లి మండలం దోమలగుండం, రేమిడిచర్ల, గండిగనుమల, అయ్యన్నపాలెం గ్రామాల్లో ప్రస్తుతం తాగునీటికి ఇబ్బంది దిగా ఉందని తమ దృష్టికి వచ్చిందన్న ఆయన ఆ మేరకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో 16 పంచాయతీల్లో ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా తాగునీరు అందించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. శుక్రవారం అధికారులతో ఫోన్‌లో మాట్లాడి దిశానిర్దేశం చేశారు. తాగునీటికి సంబంధించి ఏ ఒక్కరు కూడా ఇబ్బందులు తలెత్తకుండా పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. అవసరాల మేరకు తాగునీరు సరఫరా అవుతుందా లేదా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

ముందస్తు మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-యడ్లపాడు: ఈనెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలను శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఏపీ వీఆర్ఓ, ఏపీజేఏసీ అమరావతి పల్నాడు జిల్లా మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యం లో కార్యక్రమం నిర్వహించారు. మండల తహశీల్దార్ విజయ శ్రీ, ఎంపీడీవో హేమలత దేవి, ఏపి జేఏసీ అమరావతి పల్నాడు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, ఉప తహసీల్దార్ ఎన్.అనూరాధ, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ మల్లేశ్వరి ,పి టి డి సి డివిజన్ అధ్యక్షురాలు దిల్షాద్ బేగం, ఎంఈఓ నాగరత్నం, మండలంలోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. వక్తలు ప్రసంగిస్తూ మహిళలు అన్ని రకాలుగా అభివృద్ధి సాధించాలని, మహిళలు సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని పేర్కొన్నారు. షీ-బాక్స్‌లను ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు సంఘం ద్వారా వినతిపత్రం అందజేశామన్నారు. కేక్ కట్ చేశారు. మహిళా అధికారులకు శాలువాలతో సత్కరించి, మోమెంటోలు బహూకరించారు.

సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ శిక్షణ కరపత్ర ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్వోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ దేవరపల్లి కొండలరావు ఆధ్వర్యంలో మహిళలకు ఆత్మ స్థైర్యం, ధైర్యం, ఆత్మ విశ్వాసం, మనోబలం కల్పించుటకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ఫర్ ఉమెన్ అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డీకే గుంటూరు మహిళా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జోష్నా కుమారి, ఎకనామిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ కోటేశ్వరరావుల చేతుల మీదుగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జోష్నా కుమారి మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో మహిళలపై దాడులు, మహిళల బలహీనత మీద ఆత్మహత్యలు ,మానభంగాలు, ఎక్కువయ్యాయని, ఈ నేపథ్యంలో మహిళలకు ధైర్యం కల్పించుటకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అత్యవసరం అన్నారు. స్వోప్ డైరెక్టర్ దేవరపల్లి కొండలరావు మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాలేజీ డాక్టర్ కోటేశ్వరరావు, సావిత్రిబాయి పూలే, విజయలక్ష్మి, షేక్ సల్మా, జయసుధ, వెంకట్, చారి పాల్గొన్నారు.

సంగీతం ఇష్టపడే వారిని కలవడం అదృష్టంగా భావిస్తున్నా

ప్రముఖ సింగర్ సునీత

నేడు సీకే కన్వెన్షన్ హాలులో మ్యూజిక్ షో

విశాలాంధ్ర-మంగళగిరి : సంగీతం అంటే ఇష్టపడే వారిని కలవటం ఒక గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని ప్రముఖ సింగర్ సునీత అన్నారు. బీఎస్సీ గోల్డ్ అండ్ డైమండ్స్ సమర్పణలో కాత్యా అండ్ కశ్విక్ ఎంటర్టైన్మెంట్స్ అండ్ అనూప్ ఈవెంట్స్ వారి సునీత ఉపద్రష్ట లైవ్ మ్యూజిక్ కన్సర్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన రాత్రి సీకే కన్వెన్షన్ హాలులో మ్యూజిక్ షో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి వివరాలను ఆమె కన్వెన్షన్ హాలులో శుక్రవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో వివరించారు. శనివారం సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు షో జరుగుతుందని చెప్పారు. మంచి పాటలు విని జ్ఞాపకాలను గుండెల్లో పదిలపరచుకొని వెళ్లాలని తెలిపారు. మహిళా దినోత్సవంపై స్పందిస్తూ ప్రతిరోజు మహిళా దినోత్సవమేనని, మహిళలు లేకపోతే రోజు గడవడం కష్టమని తెలిపారు. భౌతికంగా వేరైనా అందరూ ఒకటేనని అన్నారు. ఈ ప్రాంతానికి వచ్చిన సమయంలో చిన్నప్పుడు విజయవాడ, గుంటూరులో సంగీతం నేర్చుకున్న నాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని అన్నారు. ఆ రోజులతో పోల్చుకుంటే నేడు ఈ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందిందని తెలిపారు. బీఎస్సీ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధి పొన్నూరు రామ్ కుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరి శ్రీరామ్, డి.జయ నరసింహారావు, ప్రజాపతి దీపక్, గుడవల్లి జయప్రకాష్, జాత్యా అండ్ కాశ్విక్ ఎంటర్టైన్మెంట్స్ ప్రతినిధి భోగినేని కాశీ రావు, అనూప్ ఈవెంట్స్ ప్రతినిధి మెండు అనూప్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాలులో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడుతూ ఇంటికి, సమాజానికి వెలుగునిస్తున్న మహిళలు ప్రస్తుతం పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఇదే ఒరవడి కొనసాగిస్తూ మరింత ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ మహిళలు ఇంటిని దిద్దుకోవడమే గాక కొంత సామాజిక సేవా దృక్పథం కూడా కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సమాజసేవలో ఉన్న డాక్టర్లు కందిమళ్ల జయమ్మ లావు అరుణ, మధులతలతో ప్రముఖ సేవా సంస్థ అసిస్ట్ అసోసియేట్ డైరెక్టర్ జాష్టి విష్ణులను సన్మానించారు. 100 మంది మహిళా పారిశుధ్య సిబ్బందికి కొత్త చీరలను డాక్టర్ గట్టు రంగారావు సహకారంతో అందజేశారు. దీంతో పాటు దివ్యాంగురాలైన మహిళకు జాష్టి ప్రమీల సహకారంతో వీల్ చైర్ అందించారు. కార్యక్రమంలో సెక్రటరీ నార్నే జయలక్ష్మి, క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్స్, క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

ఫౌండేషన్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : సమృద్ధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు అభినందనీయమని విజయపురిసౌత్ ఎస్ఐ షేక్ మహమ్మద్ షఫీ అన్నారు. శుక్రవారం మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో సాగర్ మాత మహోత్సవాలను పురస్కరించుకుని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 7 ఏళ్లగా సాగర మాత మహోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం సమృద్ధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. చలివేంద్రాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రమేష్ నాయుడు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీ4 సర్వేపై సమీక్ష

విశాలాంధ్ర-కారంపూడి: మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో ఎంపిడివో ఘంటా శ్రీనివాసరెడ్డి శుక్రవారం పీ4 సర్వేపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. పేదరిక నిర్మూలనలో భాగంగా దిగువస్థాయి కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం 10 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలని తెలిపారన్నారు. ఈ సర్వేలో 27 రకాల ప్రశ్నలకు జవాబులు నింపాల్సి ఉంటుందని తెలిపారు.

సచివాలయ ఉద్యోగి అరెస్టు

విశాలాంధ్ర - దాచేపల్లి : మూడో సచివాలయ ఉద్యోగి సంపతి లక్ష్మీ ప్రసాద్‌ను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై పాపారావు తెలిపారు. ఈ నెల ఒకటోతేదీ లక్ష్మీ ప్రసాద్ రూ.8.43 లక్షల పింఛను డబ్బులతో ఉడాయించిన విషయం విదితమే. దాంతో నగర పంచాయతీ కమిషనరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు తాజాగా నిందితుడిని అరెస్టు చేశారు. వెంటనే నిందితుడిని గురజాల కోర్టుకు హాజరు పర్చగా న్యాయమూర్తి రిమాండుకు ఆదేశించినట్లు ఎస్ఐ చెప్పారు.

భద్రతా నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - దాచేపల్లి : ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాంబాబు ప్రజలను కోరారు. గామాలపాడులోని సాగర్ సిమెంట్స్ కర్మాగారంలో శుక్రవారం జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాంబాబు మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండి వాహనాలు నడపాలని సూచించారు. ప్లాంట్ హెడ్ సుబ్బారావు, సేఫ్టీ మేనేజర్ సంజయ్ కుమార్ సింగ్, హెచ్ ఆర్ ఏజీఎం శంకర్ నారాయణ్ రెడ్డి తో పాటు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-పెదకూరపాడు: నియోజవర్గ కేంద్రమైన పెద్దకూరపాడు లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం 75 తాళ్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ధనలక్ష్మి , వెలుగు అధికారి సునీత, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.కె మున్ని, డాక్టర్ విద్య వ్యవసాయ శాఖ అధికారి శాంతి,ఎంపీడీవో రామకృష్ణ ముఖ్య అతిథిలుగా పాల్గొని మహిళలకు కుర్చీ నిమ్మకాయ తాడు వివిధ రకాల ఆటలు నిర్వహించి గెలిచిన మహిళలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మహిళలు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : కాకినాడ జిల్లాలోని పిఠాపురంలో ఈ నెల 14న నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, చవ్వాకుల కోటేష్‌బాబు, జొన్న రాజేష్ పిలుపునిచ్చారు. తాడేపల్లి పట్టణ జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆవిర్భావ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలు ఆవిర్భావ దినోత్సవంలో సైనికుల్లా పని చేయాలన్నారు. తాడేపల్లి నుంచి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దినేష్, తాడేపల్లి పట్టణ 22 వార్డు అధ్యక్షులు అనకాపల్లి చక్రి, సిద్దే పవన్, ఆరవ వార్డు నాయకులు చల్ల వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వరరావు, 19వ వార్డు సంయుక్త కార్యదర్శి వీరిశెట్టి శివజ్యోతి, సీతానగరం జనసేన నాయకులు బొల్లు నానాజీ ,అల్లం నాగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జీవీ ప్రజాదర్బార్

విశాలాంధ్ర - వినుకొండ : నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపాయి. వినుకొండ కొత్తపేటలోని చీఫ్ విప్ కార్యాలయంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలిసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయ ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్‌కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

నేడు ప్రపంచ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-తాడికొండ : ఆకాశంలో సగం ఆడది. నేడు అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారు. అన్ని రంగాలలో తమకు అవకాశాలు కావాలని ఇది తమ హక్కు అని భావిస్తున్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే తమ సత్తా ఏమిటో చాటుతామని తెలియజేస్తున్నారు. ఆడది లేని రంగం ఏదో తమకు చూపించాలని సవాల్ విసురుతు న్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కొందరు మహిళలను విశాలాంధ్ర పలకరించింది వారి మాటల్లో...

ఆర్థిక సహకారం అవసరం

ఎం.కిరణ్మయి ఇన్‌చార్జ్ ఏపీఓ, తాడికొండ

నేడు కుటుంబానికి తోడు ప్రభుత్వ ఆర్థిక సహకారం కూడా మహిళా అభివృద్ధికి ఎంతో అవసరమని ఎం.కిరణ్మయి తెలిపారు. తమ కుటుంబంలో అందరూ విద్యావంతులం అన్నారు. తాను పీజీ చదివానన్నారు. తనపై తాను నిలబడి ఏదో ఒక ఉద్యోగం చేసుకోవాలని భావించానని పట్టుదలతో ఉద్యోగ ప్రయత్నం చేశానన్నారు. మహిళలకు సమాన అవకాశాలు తప్పనిసరి అన్నారు. విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాలలో మహిళల పాత్ర మరింత పెరగాలని ఆకాంక్షించారు.

సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా..

షేక్ రిజ్వాన జిలాని, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

రాజకీయాలలో ఉంటే పేదలకు ఎంతోమందికి సేవ చేయవచ్చునని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రిజ్వానా జిలాని తెలిపారు. తాను కృష్ణా జిల్లా ఆతుకూరులో జన్మించానన్నారు. హిందీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశానని తెలిపారు. 2013లో ఎంపీటీసీగా పోటీ చేసి తాడికొండకు ఎంపీపీగా పనిచేశానని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎంతోమందికి సేవ చేసే భాగ్యం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. తన హయాంలో మహిళలకు కుట్టు మిషన్లు, గేదలు, చిరు వ్యాపారాలు చేసుకోవడానికి సబ్సిడీ రుణాలు ఇప్పించడం జరిగిందన్నారు. అనేక సందర్భాలలో మహిళల సమస్యల పట్ల స్పందించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. అమరావతి రాజధాని ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించానన్నారు. మహిళలకు సమాజ తోడ్పడుతోపాటు ,ప్రభుత్వ సహకారం అవసరమని నొక్కిచెప్పారు. నేడు పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నారని కొనియాడారు.

గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా మినిమల్లి ఇన్వేజివ్ (చిన్న గాటుతో)యూని పోర్టల్ వాట్స్ విధానంలో శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించిన ఘనతను గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్ సాధించింది. శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిపడుతున్న పురుషునికి, తరచూ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న మహిళకు ఈ విధానంలో అరుదైన శస్త్ర చికిత్సను కిమ్స్ వైద్యులు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే...గుంటూరుకు చెందిన 60 సంవత్సరాల వ్యక్తి బీపీ, షుగర్‌తో బాధపడుతూ ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ ఉన్న నేపథ్యంలో ఆ వ్యక్తి బంధువులు గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దీంతో చీఫ్ కన్సల్టెంట్ థొరాసిక్, మినిమల్ యాక్సిస్ సర్జన్ డాక్టర్ ఖాజా అబ్దుల్ మొయిన్‌బేగ్ నేతృత్వంలో పేషంట్‌ను పరీక్షించగా కుడి వైపు ఊపిరితిత్తుల్లో గాలిబుడగ ఏర్పడి అది పగిలిపోయి ఊపిరితిత్తులు పూర్తిగా కుచించుకుపోయినట్లు వైద్యులు గుర్తించారు. యూని పోర్టల్ వాట్స్ విధానంలో శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఇలాంటి శస్త్ర చికిత్సలను బైపాస్ సర్జరీలో పెద్దకోత లేకుండా కేవలం గంటన్నరలో విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ ఖాజా అబ్దుల్ మొయిన్ బేగ్ పేర్కొన్నారు. అదే విధంగా విజయవాడకు చెందిన 38 సంవత్సరాల గృహిణి తరచూ ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఆమె బంధువులు గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దీంతో వైద్యులు ఆ మహిళను పరీక్షించగా లంగ్ ఎడవ వైపు కింది భాగంలో నీటిగడ్డ లాంటిది ఉన్నట్లు గుర్తించారు. ఈమెకు కూడా యూని పోర్టల్ వాట్స్ విధానంలో శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. శస్త్ర చికిత్స పూర్తయిన మూడు రోజుల్లోనే ఇద్దరు పేషంట్లు డిశ్చార్జ్ చేసినట్టు తెలిపారు. శస్త్ర చికిత్సలో అనస్థీషియా, క్రిటికల్ కేర్ విభాగాలకు చెందిన నిపుణుల సహకారంతోనే అరుదైన శస్త్ర చికిత్సలను నిర్వహించినట్లు ఆయన స్పష్టంచేశారు. ఈ రెండు కేసుల్లో సమస్యల కారణాలు వేరువేరు అయినా ఇద్దరికీ యూని పోర్టల్ వాట్స్ విధానంలో అరుదైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించినందుకు కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అద్విక్ బొల్లినేని, కిమ్స్ శిఖర హాస్పిటల్ సీఓఓ సుధాకర్ జాదవులు డాక్టర్ల బృందాన్ని అభినందించారు.

నాదెండ్లను విమర్శించే నైతిక అర్హత అంబటికి లేదు : ఆళ్ల హరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఎక్కడా ఎలాంటి మచ్చ లేని జనసేన నాయకులు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ని విమర్శించే నైతిక అర్హత అధికారాన్ని అడ్డం పెట్టుకొని పేదల సహాయ నిధిలో సైతం అవినీతికి పాల్పడిన వైసీపీ నేత అంబటి రాంబాబుకి లేదని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. నాదెండ్ల మనోహర్ బియ్యం దొంగ అంటూ అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజాధనాన్ని దోచుకున్న దొంగలెవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసంటూ వ్యాఖ్యానించారు. జగన్ విసిరే అవినీతి మెతుకులకు ఆశపడే వైసీపీ నేతలు జనసేనపై అసందర్భ విమర్శలు చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. శుక్రవారం అయన పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులతో కలిసి మాట్లాడారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు పేదల బియ్యాన్ని పందికొక్కులా తిన్న వైసీపీ నేతలకు ఇంకా కడుపు నిండలేదని మండిపడ్డారు. పౌర సరఫరాల శాఖా మంత్రిగా నాదెండ్ల మనోహర్ పదవీ బాధ్యతలు స్వీకరించ చాక బియ్యం మాఫియాపై ఉక్కుపాదం మోపారన్నారు. సమావేశంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, మెహబూబ్ బాషా, కోలా అంజి, పసుపులేటి నరసింహారావు, వడ్డె సుబ్బారావు, సందూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

నవధాన్య విత్తనాలు చల్లాలి..

విశాలాంధ్ర-దాచేపల్లి : ఖరీఫ్ సీజన్‌కు ముందుగా రైతులు తమ పొలాల్లో నవధాన్య విత్తనాలు (పీఎండీఎస్) చల్లుకోవాలని ప్రకృతి వ్యవసాయం ఏడీపీఎం ప్రేమ్ రాజ్, వ్యవసాయ శాఖ పిడుగురాళ్ల ఏడీఏ శ్రీకృష్ణ దేవరాయలు కోరారు. ప్రకృతి వ్యవసాయం పై శుక్రవారం దాచేపల్లిలో వెలుగు, ఉద్యానం, వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లాం ఫాం శాస్త్రవేత్తలు శివారెడ్డి, సాంబశివరావు మాట్లాడుతూ చీడ పీడల నివారణకు, పెట్టుబడులు తగ్గించుకోవడం కోసం ప్రకృతి వ్యవసాయాన్ని అవలంభించాలని సూచించారు.

కాంచనమాల పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-తెనాలి: ప్రేక్షకులకు నిజమైన వినోదాన్ని ఉన్నత విలువలను చాటిన నాటితరం సినిమాలపై పరిశోధన నిరంతరం జరగాలని, నేటి తరానికి ఆ విశేషాలను అందించాలని చైతన్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి అన్నారు. గాంధీనగర్‌లోని ఇస్కఫ్ కార్యాలయ ప్రాంగణంలో భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) తెనాలి ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఒకనాటి ఆంధ్రుల అందాల సినీతార కాంచనమాల జీవితంపై తెలుగు సినిమా డ్రీమ్‌గర్ల్ కాంచనమాల పుస్తకాన్ని డాక్టర్ దక్షిణామూర్తి ఆవిష్కరించారు. ఆయన తన ప్రసంగంలో గుంటూరుకు చెందిన చరిత్ర పరిశోధకుడు పారా అశోక్‌కుమార్ సంపాదకత్వంలో తీసుకొచ్చిన మోనోగ్రాఫ్ పుస్తకం ఆవిష్కరించడం తన అదృష్టంగా భావించారు. ఉత్తమ సినిమాలను ప్రోత్సహించాలనే భావనతో క్లాసికల్ ఫిలిం సొసైటిని ఏర్పాటు చేసిన దశాబ్దాల పాటు కృషి చేసినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు. చివరిరోజుల్లో తెనాలిలో నివశించిన కాంచనమాలను వైద్య సలహాలను ఇచ్చినట్లు చెప్పారు. ఆమె జీవితాన్ని పరిశోధించి చక్కని పుస్తకంగా తీసుకొచ్చిన అశోక్ కుమార్‌ను అభినందించారు. ప్రజా సాహితి ప్రధాన సంపాదకుడు కొత్తపల్లి రవిబాబు మాట్లాడుతూ బాలివుడ్ నటీమణి హేమమాలిని కన్నా ముందే తెలుగునాట డ్రీమ్‌గర్ల్‌గా కాంచనమాల వెలుగొందారని చెప్పారు. ఆమె చరిత్రను నేటి తరానికి పరిచయం చేయడం గొప్ప విషయమన్నారు. ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి మాట్లాడుతూ కాంచనమాలతోనే తెనాలికి ఆంధ్రాప్యారిస్ అనే పేరొచ్చిందని చెప్పారు. విశ్వవిద్యాలయాలు చేయాల్సిన చరిత్ర పరిశోధన కృషిని కొనసాగిస్తున్న అశోక్‌కుమార్ అభినందనీయులని అన్నారు. వివేక విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ మాట్లాడుతూ పాత సాహిత్యాన్ని వివిధ అంశాలకు సంబంధించిన లక్షలాది పుస్తకాలను డిజిటలైజ్ చేస్తూ భావితరాలకు పదిలం చేస్తున్న మనసు ఫౌండేషన్ కృషిని, అందుకు అశోక్‌కుమార్ తోడ్పాటును ప్రశంసించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మొవ్వా సత్యనారాయణ మాట్లాడుతూ సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో తెనాలి ఖ్యాతిని తరగని గనితో సమానమన్నారు. పుస్తక సంపాదకుడు పారా అశోక్‌కుమార్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో తెనాలి చేసినంత తలసరి కంట్రిబ్యూషన్ భారతదేశంలో లేదన్నారు. వివిధ రంగాల ప్రముఖులు, సంస్థలకు చెందిన మోనోగ్రాఫ్ పుస్తకాలను సిరీస్‌లా తీసుకురావాలని భావించారు. ఈ కార్యక్రమాన్ని ఇస్కఫ్ ప్రతినిధి బొల్లిముంత కృష్ణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, డాక్టర్ కె.రామరాజు, లలితానంద ప్రసాద్, యడ్లపాటి వెంకటేశ్వరరావు, జుగాష్‌విలి, జీవన్ నాగేశ్వరరావు, కొండముది రమేష్‌బాబు, ఆరాధ్యుల కన్న, అన్నపూర్ణ, లక్కరాజు లక్ష్మణరావు, లక్ష్మణశాస్త్రి, చందు సూర్య, కన్నెగంటి మధు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : వినుకొండ

ఇ.పి.నెం. 89/2023/ ఓ.ఎస్.నెం.40/2020

పిటీషన్
షేక్ ఖాదర్ బాషా ... డి.హెచ్.ఆర్
ఎదిరి
షేక్ సాదుల్లా బాబా ... జె.డి.ఆర్

టు :
షేక్ సాదుల్లా బాబా, తండ్రి మహబూబ్ సుభాని డోర్.నెం. 6-48, రాజాహుస్సేన్ పంజా బజారు, వినుకొండ పట్టణం, పల్నాడు జిల్లా.

పై నెంబరు అమలు పిటీషన్‌లో ఆర్డర్ 21 రూల్ 66 సి.పి.సి. ప్రకారం మీకు నోటీసు జారీ చేయించుకొనుటకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు బత్తాలు కట్టినను మీరు తీసుకొనకుండా కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు తెలియజేయునది ఏమనగా... ది.25-03-2025న వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదాకు మీరు స్వయంగా గాను లేక మీ న్యాయవాది ద్వారాను పై కోర్టునకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపగలరు. లేనియెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షముగా తీర్మానం చేయగలరని ఇందుమూలముగా మీకు తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది : 25-03-2025

చాగంటి వీరాంజనేయ చౌదరి
సయ్యద్ మహమ్మద్ ఖాశిం
వాది తరపు న్యాయవాదులు, వినుకొండ
సెల్ : 98480 21892, 9030214799

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

ఓ.ఎస్.నెం.198/2023

పిటీషన్
బ్యాంక్ ఆఫ్ బరోడా
రిప్రజెంటెడ్ బై ది మేనేజర్, వినుకొండ బ్రాంచి - వాది
ఎదిరి
తమ్మిశెట్టి అంజిబాబు మరి ఒకరు -- ప్రతివాదులు

టు : 1వ ప్రతివాది : తమ్మిశెట్టి అంజిబాబు, తండ్రి లక్ష్మయ్య డోర్.నెం. 19-683, రామాలయం దగ్గర, హనుమాన్ నగర్, వినుకొండ పట్టణం, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా, వినుకొండ బ్రాంచి నుండి మీరు లోన్ తీసుకొని బాకి చెల్లించనందున మీపై వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు దావా దాఖలు చేసి మీకు దావా సమను జారీ అగుటకు ఎన్నిసార్లు బత్తాలు కట్టినను మీరు దావా సమను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా... పై కోర్టునందు వాయిదా ది.20-03-2025న అయి ఉన్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, మీ లాయరు ద్వారా గాని ఉ॥ 10-30 ని॥లకు పై కోర్టు నందు హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపగలరు. అట్లు మీరు వాయిదాకు హాజరు కానిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది : 20-03-2025

చాగంటి వీరాంజనేయ చౌదరి
వాది తరపు న్యాయవాది, వినుకొండ
సెల్ : 98480 21892

అమరవీరుల స్థూపాలకు మరమ్మతులు

విశాలాంధ్ర-పెదకూరపాడు: అమరజీవుల వర్ధంతి సంద ర్భంగా అమరవీరులకు స్మరిం చుకోవాలని, వారి ఆశయల సాధనకు పునరాంకితమౌదా మని జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు, పెదకూరపాడు నియోజకవర్గ కార్య దర్శి మునగోటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పెద్దకూరపాడు శాఖ ఆధ్వ ర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు, కమ్యూనిస్టు యోధులు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సాధకులు, పాఠశాల నిర్మాణ సారథి, శాసన సభ మాజీ సభ్యులు, మాజీ సర్పంచ్ కామ్రేడ్ దర్శి లక్ష్మయ్య, కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ దర్శి పానకాలరావు, తెలంగాణా సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ అంబటి హనుమం తరావు పెదకూరపాడు నియో జవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలోపేతానికి బడుగు బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా స్మారక స్థూపాలకు మరమ్మ తులు చేసి రంగులు వేస్తున్నట్లు తెలిపారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నిషేధం: కమిషనర్

విశాలాంధ్ర-మాచర్ల : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను ప్రభుత్వం నిషేధించినట్టు మున్సి పల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణు బాబు తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రీసైక్లింగ్ చేయబడి 120 మైక్రాన్ల మందంలోపు ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్, 50 మైక్రాన్ల మందం కంటే తక్కువ ఉన్న ప్యాకేజింగ్ కోసం ఉపయోగించే ప్లాస్టిక్ షీట్ చేసిన కవర్లు, వస్తువులను చుట్టే కవర్లను ప్రభుత్వం నిషేధించి నట్టు తెలిపారు. వాటిని ప్రజలు వాడవద్దని సూచిం చారు. అదేవిధంగా 100 మైక్రాన్ల మందంలోపు ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, స్పూన్లు, కత్తులు, గడ్డి తదితర, ప్లాస్టిక్ స్టిక్లు, జెండాలు, మిఠాయి కవర్లు, ఐస్ క్రీమ్ స్టిక్లు, ఇయర్ బడ్స్ తదితర కూడ ప్రభుత్వం నిషేధించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉందని, క్యాన్సర్ వంటి ప్రమాదక రమైన వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. వీటికి ప్రత్యామ్నాయంగా క్లాత్, జూట్, గాజు, వెదురుతో చేసిన బ్యాగ్స్ బ్యానర్లను వినియోగించాలని ఆయన కోరారు. దుకాణదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఇంజనీర్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక హిందూ ఫార్మసీ కళాశా లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం తెలిపారు. ఈ వేడుకలకు కళాశాల పాలకమండలి చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్శిటీ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంఎన్ చైతన్య కుమారి, విశిష్ట అతిథి డాక్టర్ శిల్పా చౌదరి నల్లపనేని (ఆస్టర్ రమేష్ హాస్పిటల్, గుంటూరు)లు మాట్లాడుతూ మహిళలు వృత్తిపరంగా గానీ, వ్యక్తిగత జీవితంలో గానీ సమతుల్యతతో కర్తవ్యాన్ని నిర్వహించినపుడు అభివృద్ధి సాధించగలుగుతారన్నారు. ఉమెన్స్ డే సందర్భంగా కళాశాల సిబ్బందికి ఆస్టర్ రమేష్ హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కళాశాల గౌరవ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధన రావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.ప్రత్యూష, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య పాల్గొన్నారు.

లోకేష్ చొరవతో పెదవడ్లపూడి ఎత్తిపోతల పథకం పూర్తి

విశాలాంధ్ర-మంగళగిరి : కూటమి ప్రభుత్వ పాలనలో మంగళగిరి నియోజకవర్గ రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో పలు అభివృద్ధి పనులు పూర్తవుతున్నాయి. వైసీపీ పాలనలో నిధుల లేమితో నిలిచిపోయిన పెదవడ్లపూడి హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకం మంత్రి నారా లోకేష్ చొరవతో పూర్తయింది. దీంతో మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామంలో ఉన్న హైలెవెల్ కెనాల్ ఎత్తిపోతల పథకం త్వరలోనే మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా ప్రారంభం కానుంది. శుక్రవారం ఎత్తిపోతల పథకం వద్ద ట్రయల్ రన్ వేసి మోటార్లు, పంపుల పనితీరును అధికారులు పరిశీలిం చారు. పైపుల ద్వారా సాగునీటిని దిగువకు విడుదల చేసి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. గత టీడీపీ ప్రభుత్వ హయంలో రూ.9 కోట్లతో 70 శాతం పనులను పూర్తి చేయగా వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు మంజూరు చేయకపోవడంతో మిగిలిన 30 శాతం నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఎత్తిపోతల పథకాన్ని వైసీపీ ప్రభు త్వం తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసింది. ఐదు సంవత్సరాలలో 30 శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయింది. దీనితో ఐదు సంవత్సరాలు పాటు రైతులు అనేక ఇబ్బందు లుపడటంతో పాటు ఆర్థికంగా నష్టపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేష్ ఆ ప్రాంత రైతులకు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఆరు నెలల్లోనే ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేశారు. దీంతో ఆ ప్రాంత రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేయ డంతో పాటు మంత్రి నారా లోకేష్కు కృతజ్ఞతలు తెలుపు తున్నారు. 2018లో రూ.9 కోట్ల అంచనాతో పనులు ప్రారంభించగా... ఇప్పుడు ఆ అంచనా రూ.14.88 కోట్లకు చేరుకున్నప్పటికీ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ నుంచి త్వరితగతిన నిధులు మంజూరు చేయించి ఎత్తిపోతల పథకం పనులను పూర్తిచేయించారు. ఈ సందర్భంగా ఎస్ఈ వెంకటరత్నం మాట్లాడుతూ త్వరలో మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా హైలెవల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల మంగళగిరి, తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల పరిధిలోని 15 గ్రామాల్లో ఉన్న 25,344 ఎకరాలకు లబ్ధి కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈ అనిల్ కుమార్, జేఈ సుభాషిని, ఐడీసీ ఏఈ గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

24, 25 తేదీల్లో జరిగే సమ్మెను విజయవంతం చేయండి

యూఎఫ్బీయూ జిల్లా కన్వీనర్ బాషా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 24, 25వ తేదీలలో జరపబోయే 48 గంటల సమ్మెను విజయ వంతం చేయాలని యూఎఫ్బీయూ జిల్లా కన్వీనర్ సయ్యద్ బాషా పిలుపునిచ్చారు. బ్యాంకు ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక(యూఎఫ్బీయూ) పిలుపు మేరకు గుంటూరు చంద్రమౌళిక నగర్ కెనరా బ్యాంక్ వద్ద శుక్రవారం ఉద్యోగులు, అధికారులు పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు జరిపారు. ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ రెండు రోజుల పాటు గుంటూరు నగరంలో పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు జరపాలని విజ్ఞప్తి చేశారు. ఎస్బీఐ నాయకులు పరేంద్ర మాట్లాడుతూ వెంటనే బ్యాంకులలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ఐదు రోజుల పనిది నాల్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఐబీఓసీ యూబీఐ నాయకులు నాయకులు రాంబాబు మాట్లాడుతూ యాజమాన్యాలు, ఉద్యోగుల చర్యలలో ప్రభుత్వాలు జోక్యంతో ఉద్యోగుల ప్రయోజనాలను దెబ్బతీసే ప్రయత్నాలను విరమించుకోవా లని అన్నారు. యూఎఫ్బీయూ సహాదారుడు పి.కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసే ఉద్యోగ వ్యతిరేక నిర్ణయాలపై అసంఘటిత రంగ కార్మిక సంఘాలతో కలసి ఐక్య ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఏపీబీఈఎఫ్ సెక్రటరీ రామకృష్ణ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మురళి, సాంబశివరావు, వేణు, షరీఫ్, పృథ్వీ, క్రాంతి, పావని, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర యూనిట్గానే అమలు చేయాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్గా కాకుండా రాష్ట్ర యూనిట్ గానే అమలు చేయాలి అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ కింద రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం ధర్నాచౌక్ వద్ద వర్గీకరణపై ప్రభుత్వం తొందరగా చర్యలు తీసుకోవాలని నిరసన సభ నిర్వహించారు.దీనికి రాష్ట్ర నాయకులు మానికొండ శ్రీధర్ మాదిగ అధ్యక్షత వహించారు. ప్రధాన వ్యక్తగా విచ్చేసిన బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను ఎ,బి,సి,డిలుగా వర్గీకరించాలని 1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదు మూడి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గడ్డ మీద ఏర్పడిన విషయం తెలిసిందే అనాటి నుండి ఉద్యమ పోరాట ఫలితంగా 1996లో నాటి చంద్రబాబు ప్రభుత్వం యస్ సి వర్గీకరణ అంశాన్ని పరిష్కరించడం కోసం రామచంద్రరాజు కమీషన్ ఏర్పాటు చేయడం దాని నివేదిక అధా రంగా ఎస్సీ లోని 59 కులాల విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో వర్గీకరణ చేసి సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు.అయితే మాల సామాజిక వర్గానికి చెందిన కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించి అడ్డుకోవటం జరిగింద న్నారు. మరలా తాము సుప్రీం కోర్టును ఆశ్రయించగా గత ఏడాది ఆగష్టు 1న సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలే అమలు చేసుకోవచ్చు అనే తీర్పును ఇచ్చారన్నారు. అందుకనుగుణంగా రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య కమీషన్ ఏర్పాటు చేసి వర్గీకరణను పరిష్కరిం చటానికి చర్యలు చేపట్టారన్నారు.ఈ ధర్నాలో రాష్ట్ర నాయ కులు ఏటుకూరి విజయ్కుమార్ మాదిగ, గుండాల ఆనంద్ మాదిగ,పరసా రామయ్య, మారబత్తుల గోపాల్,కనకపూడి వెంకటరత్నం, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

రూ.17 కోట్ల విద్యుత్ బకాయిలపై దృష్టి సారించాలి..

విశాలాంధ్ర - దాచేపల్లి : గుర జాల నియోజకవర్గంలోని దాచే పల్లి, పిడుగురాళ్ల సబ్ డివిజన్లలో పేరుకుపోయిన రూ 17 కోట్ల బకాయిల వసూళ్లపై దృష్టి సారిం చాలని విద్యుత్ శాఖ పల్నాడు జిల్లా ఏఓ ఫైనాన్స్ వెంకటేశ్వర్లు ఆదేశం చారు. ఈ రెండు మండలాల పరిధిలోని అధికారులు, ఉద్యోగులతో శుక్రవారం నారాయణపురంలోని సీపీఐ కళ్యాణ మండపంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏఓ ఫైనాన్స్ వెంకటేశ్వర్లు, మాచర్ల ఈఈ నూతలపాటి సింగయ్య మాట్లాడుతూ రెండు మండలాల్లో రైతులకు చెందిన 7 వేలకు పైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబం ధించి రూ.2 కోట్ల మేరకు బకాయిలు ఉన్నట్లు చెప్పారు. గృహాలు, వాణిజ్యం, పరిశ్రమలకు చెందిన బకాయిల్లో దాచేపల్లి నుంచి రూ.12 కోట్లు, పిడుగురాళ్ళ నుంచి రూ.13 కోట్ల వరకు ఉన్నట్లు వివరించారు. వాటిని సకాలంలో వసూలు చేయాలని ఆదేశించారు. అనధికార విద్యుత్ సర్వీసులను క్రమబద్దీకరించుకోవాలని కోరారు. దీనికి 50 శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తున్నట్లు వెల్లడించారు. 23 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం ఈ అవకాశం కల్పించినట్లు చెప్పారు. రాయితీపై సోలార్ ను కూడా తీసుకోవాలని వినియోగదారులను కోరారు. ఈ సమావేశంలో డీఈఈలు వీరేశ్వరరావు, నాగసురేష్ బాబు, ఏఈఓ సందీప్ కుమార్, జేఏఓ ఆశీర్వాదం, ఏఈలు భగవాన్ రావు, దండా నాగేశ్వరరావు, లక్ష్మా నాయక్, సైదారావు, మస్తాన్ వలీ, పవన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : నియోజకవర్గ పరిధిలోని ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులను శు క్రవారం మంత్రి నాదెండ్ల మనోహర్ అందజేశారు. అమరావతి సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ. 1,42,059 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా ప్రజలకు అత్యవసర ఆరోగ్య సాయం అందచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ముందుండి పనిచేస్తుందని, ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

డ్వాక్రా మహిళలకు రూ.4 కోట్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడి కొండ : పొన్నెకల్లు గ్రామ ఎస్బీఐ ఆధ్వర్యంలో శుక్ర వారం డ్వాక్రా మహిళలకు రూ.4 కోట్ల చెక్కులను బ్రాంచ్ డీజీఎం కృష్ణ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగా లని విజ్ఞప్తిచేశారు. స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఆర్ఎం సత్య స్వరూపిణి, ఎస్బీఐ మేనేజర్ అనిల్ కుమార్, డీపీఎం కేశవకుమార్, పీడీ విజయలక్ష్మి, ఏపీఓ ఆర్.సాంబశివరావుపాల్గొన్నారు.

నాదెండ్ల బ్రహ్మయ్య హత్య కేసులో ముద్దాయిలను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజా ఉద్యమ కారుడు కామ్రేడ్ నాదెండ్ల బ్రహ్మయ్య హత్యగావింపబడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రథమ వర్ధంతి సభను దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనం నందు బహుజన పొలిటికల్ నిర్వహించారు. బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ సాదు మాలాద్రి అధ్యక్షతన శుక్రవారం ఉదయం సభ జరిగింది. ఈ సభను భీం సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం స్వాగతం పలికి ప్రారంభించారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ ఇంతవరకు ముద్దాయిలను అదుపులోకి తీసుకోకుండా తాత్సారం చేయటం పలు అనుమానాలకు దారి తీస్తుందని అనుమానం వ్యక్తం చేసారు.సామాజిక న్యాయ కేంద్రం రాష్ట్ర కన్వీనర్,హైకోర్టు అడ్వకేట్ వైకె, విరసం రాష్ట్ర నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. జె విద్యాసాగర్, బహుజన కెరటాలు వ్యవస్థాపకులు పల్నాటి శ్రీరాములు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పూరు నరసిం హరావు, డి. బి.ఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, బహుజన మహాసభ జాతీయ అధ్యక్షులు జి.ఆర్.భగత్ సింగ్ తదితరులు ప్రసంగించారు.